విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

తెల్లరాయి అక్రమ తరలింపు పై విచారణ

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలం చవట భీమవరంలో ఇటీవల తెల్లరాయి అక్రమ తరలింపు విషయంలో వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా మైనింగ్ అధికారులు వీఆర్వో, వీఆర్ఏలను విచారణ చేశారు. చౌట భీమవరం గ్రామంలో గత కొంతకాలంగా అక్రమార్కులు గ్రామస్తుల, రెవెన్యూ అధికారుల సహకారంతో తెల్లరాయి అక్రమ తరలింపు చేస్తున్నారని ఆ విషయాన్ని స్థానిక మండల స్థాయి జిల్లా అధికారులకు సైతం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. తెల్లరాయిని అక్రమంగా తరలిస్తూ అక్రమార్కులు లక్షల రూపాయలు గడిస్తున్నా అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల టన్నుల కొద్దీ తెల్ల రాయిని తవ్వి గుట్టలు వేసిన విషయాన్ని అధికారులు దృష్టికి ఆ గ్రామ సర్పంచ్, గ్రామస్తులు తీసుకెళ్లారు. దాంతో అక్రమ తరలింపు పై ఆ గ్రామ విఆర్ఓ పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఎస్సై సుభాని కేసు నమోదు చేశారు. తెల్ల రాయిని అక్రమంగా తవ్వి తీసిన వాహనాలను అదుపులోకి తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిం చారు. ఆ మేరకు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మైనింగ్ విజిలెన్స్ అధికారులు బుధవారం చౌట భీమవరంలో విచారణ జరిపారు. వీఆర్వో వీఆర్ఏలను విచారించి వారి వివరాలను సేకరించారు. గ్రామ సర్పంచు లక్ష్మీ నరసయ్య సైతం విజిలెన్స్ అధికారులకు పలు వివరాలను అందజేశారు .జెసిబి తవ్విన ప్రాంతంలో ఒక రోజంతా ఉన్న ఆ వాహనాన్ని అధికారులు అదుపులోకి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మైనింగ్ అధికారులను కోరారు.

నెల్లూరులో విషాదం
- పిడుగుపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరులో బుధవారం పిడుగుపడి ఓ వ్యక్తి మృతిచెందాడు. గ్రామస్తుల సమాచారం మేరకు గ్రామ బిసి కాలనీకి చెందిన మక్కిన గోవర్దన్ (40) అడ్డరోడ్డు దగ్గర గేదెలను మేపుతుండగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకంలో మునిగిపోయారు.

నాకా బంద్ లో ఐదుగురు పాత నేరస్తులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర - కావలి : దొంగతనం, కిడ్నాప్ హత్యాయత్నం కేసులలో ఐదుగురు పాత నేరస్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ హైమావతి పేర్కొన్నారు. బుధవారం కావలి పట్టణం లోని రూరల్ పోలీస్ స్టేషన్ లో జిల్లా అడిషనల్ ఎస్పీ హైమావతి, కావలి డీఎస్పీ యం.వెంకటరమణ, రూరల్ సి.ఐ రాజేష్, అల్లూరు ఎస్సై శ్రీనివాసులరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ హైమావతి మాట్లాడుతూ ఎస్పి విజయరావు ఆదేశాల మేరకు మంగళవారం అల్లూరు మండలం సింగపేట గ్రామ సెంటర్ లో నాకా బంద్‌లో భాగంగా అల్లూరు ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారు జాతీయ రహదారి నుండి అల్లూరు వైపు వస్తుండగా పోలీసులను చూసి కారు వెనుకకు తిప్పు కొని పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా వెంటనే ఎస్సై తన సిబ్బందితో కారును ఓవర్టెక్ చేసి కారును చుట్టుముట్టి వారిని విచారించి కారును ఆపి తనిఖీ చేయగా కారులోని ఐదుగురు నిందితులు ఉన్నారన్నారు. అల్లూరుపేటకి చెందిన కార్తీక్, అల్లూరు ఆర్ డి ఆర్ కాలనీకి చెందిన యనమల మోహన్ కృష్ణ, కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం కి చెందిన శానంపూడి మహేష్, నెల్లూరు బాలాజీ నగర్ కు చెందిన వంశీకృష్ణ, అల్లూరు కోనేరు సెంటర్ కి చెందిన శివ ప్రసాద్, కలువాయి గ్రామానికి చెందిన కారు ఓనర్ కండె ప్రసాద్ లు కారులోనే వున్నారన్నారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా పలు కేసులలో పాత నేరస్తులే అని విచారణలో తేలిం దన్నారు. వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయగా వాహనం లోని లాప్టాప్ లు, కత్తులు, రాడ్లు, చేతి గ్లౌజులు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారించగా అక్టోబర్ 14వ తేదీ అల్లూరులోని ఆర్ డి ఆర్ కాలనీలోని ఒక ఇంటిలో రెండు లాప్టాప్ లు దొంగిలించినట్లు, బుచ్చి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఒక ఇంటిలో దొంగతనం చేసేందుకు పథకాన్ని రచించారని వారు తెలిపారన్నారు. నెల్లూరు టౌన్ నవాబ్ పేట లో ఒక వ్యక్తితో కిడ్నాప్ చేసేందుకు ఐదు లక్షల రూపాయలను ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. సంగం గ్రామ పరిధిలో ఒక వ్యక్తిని హత్య చేసేందుకు ఐదు లక్షల రూపాయలను ఒప్పందం చేసుకున్నారు అని అన్నారు. నెల్లూరు లోని ఒక ఇంటిలో 30 లక్షల రూపాయలు విలువచేసే ఇంటి పత్రాలను దొంగిలించేందుకు కిరాయికి ఒప్పుకున్నారని, కోవూరులో ఒక మహిళను అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తిని చంపుటకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. కలువాయి గ్రామానికి చెందిన మామిడి తోటలో ఉన్న ఇంటిలో రెండు బంగారు చైన్లు, మూడు ఉంగరాలు, ఒక బ్రాస్ లైట్, 70 వేల రూపాయలు నగదు దోచుకున్నారని తెలిపారు. ఐదుగురు పాత ముద్దాయిలు అని, వారు బెయిల్ పై వచ్చి మరల వ్యూహాలు రచించి హత్యలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. దొంగతనాలు, రెండు మర్డర్లు, ఒక కిడ్నాప్, ఒక ఇంటి పత్రాలను దొంగతనం జరగకుండా అల్లూరు ఎస్సై శ్రీనివాసులరెడ్డి ఆపారని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలిస్తామని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సి.ఐ రాజేష్, అల్లూరు ఎస్సై శ్రీనివాసుల రెడ్డి ని అభినందించి త్వరలో రివార్డును ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను ఆపాలి: టీడీపీ

విశాలాంధ్ర- విడవలూరు: విడవలూరు మండలం ముదివెర్తి గ్రామంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ముదివెర్తి గ్రామ ప్రజలు, టిడిపి రాష్ట్ర మైనారిటీ నాయకుడు ఇమామ్ భాష ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పోలీస్లు ఇమామ్ భాషను అదుపులోకి తీసుకున్నారు. పార్టీ నాయకుడు ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముదివిత్తి గ్రామానికి పెన్నా నదికి మధ్యలో రక్షణ కోటగా ఉన్న తాటి చెట్ల దిబ్బను, అక్రమ రవాణా ద్వారా ఇసుకను త్రవ్వేస్తున్నారని, ఇలా త్రావ్వివేస్తే పూర్తిగా గ్రామం మునిగిపోయే అవకాశం ఉందని అన్నారు, అదేవిధంగా డి ఫారం భూమి రైతులను భయభ్రాంతులకు చేసి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు, అసలు ఈ భూమి ఏటి పోరంబోకు కాదని, ఇది దేవి రెడ్డి పట్టాభిరామిరెడ్డి గారి భూమి అని భూ సంస్కరణ చట్టంలో ఆయన పేదలకు వదిలేశారని, 2005లో ప్రభుత్వం పట్టాలి ఇచ్చిందని పేర్కొన్నారు. ఇది సర్ ప్లస్ ల్యాండ్ కనుక ఇసుక ఎత్తడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మాంబాసాని తక్షణం విడిచిపెట్టాలని, అక్రమ మైనింగ్ ఆపాలని, డి ఫాం పట్టాదారులకు న్యాయం చేయాలని కోరారు లేని పక్షంలో కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, షరీఫ్, ఏం శ్రీనివాసులు రెడ్డి, సత్యంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం పోరాడాలి
వామపక్ష నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై అందరూ పోరాటం చేయాల్సిన అవసరం వుందని వామపక్ష నాయకులు మూ లం రమేష్, దామ అంకయ్య, రాంబాబు పిలుపునిచ్చారు. బాలాజీ నగర్ సిపిఎం జిల్లా కార్యాలయంలో వారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజీని హోదాని విస్మరించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ, జనసేన అన్ని పార్టీలు ప్రత్యేక హోదా మీద పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 26 ఢిల్లీలో జరిగే ప్రత్యేక హోదా మీద అన్ని వామపక్ష ప్రజా సంఘాల విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలిసి రిప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. దీనికి సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని వామపక్ష నేతలు తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ జేమ్స్ గార్డెన్, వెంకటరామపురం, తదితర ప్రాంతాలలో నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం ను బుధవారం నిర్వహిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక ప్రాంతంలో డ్రెయిన్లు, రోడ్ల సమస్య లను త్వరగా పూర్తి చేసి, ట్రాఫిక్ కి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముదిరెడ్డి వేదవతి, సుబ్బారెడ్డి, వైసీపీ నాయ కులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్ లోని అబ్దుల్ కలాం వీధి, ఎర్ర దర్గా వీధి, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం 63వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక ప్రాంతంలో త్వరలో డ్రెయిన్లు పూర్తి చేసి, ఎవరికి ఇబ్బందులు లేకుండా రోడ్డును కూడ విస్తరించే కార్యక్రమం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, స్థానిక కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల దాడికి ఖండన

విశాలాంధ్ర- ఉదయగిరి: సిపిఎం నాయకులపై వైసిపి నాయకు లు దాడి చేయడానికి ఖండిస్తున్నామని జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని కొత్తపల్లి స సమీపంలోని రోడ్డు పక్కన నివాసం ఉంటున్న 40 కుటుంబాల గిరిజనులకు పక్క గృహాలు నిర్మించుకునేందుకు అదే గ్రామానికి చెందిన కాశిరెడ్డి రెండు ఎకరాల భూమిని గిరిజనులకు అప్పగించారు. సహించని స్థానిక సొసైటీ అధ్యక్షులు ఎంపీపీ భర్త మూలే వినయ్ రెడ్డి ఆయన అనుచరులతో కలిసి కాశిరెడ్డి సిపిఎం మండల నాయకులు కాకు వెంకటయ్య పై దాడి చేయడం హేయమైన చర్యని దాడిని ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. గిరిజనులు భూమిని జెసిబి లతో చదును చేసుకునే క్రమంలో కొంతమంది అక్కడికి చేరుకుని వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో వారు కాశిరెడ్డికి ఎంపిటిసి భర్త కాకు వెంకటయ్య అక్కడికి చేరుకోగా వారిపై వైసిపి నాయకులు దాడి చేశారు. పాత కక్షల కారణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. స్థానిక పోలీసులు స్పందించక పోవడం విచారకరమన్నారు. దాడికి పద్దవారిని పోలీసులు అరెస్టు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు లక్ష్మీపతి, మానే వెంకయ్య, పుల్లయ్య, కాకు వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం లోని ఇస్కదామెర్ల ఉన్నత పాఠశాలలో శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను పాఠశాల ప్రధానోపాధ్యా యులు జయలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ సామగ్రి, ఆరోగ్యం పరిశుభ్రత,సాఫ్ట్వేర్ అండ్ యాప్స్ ,పరిసరాలు-వాతావరణ మార్పులు, గణిత మోడల్స్ కు సంబంధించిన ప్రాజెక్టులను పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఉత్పతనం, వర్షపునీరు వినియోగం, యాప్ లు,గణితం మోడల్స్ ను ఉపాధ్యా యుల సహకారంతో విద్యార్థులు ప్రదర్శించారు. వీటిలో మొదట వచ్చిన ప్రాజెక్ట్ ను మండల స్థాయి కి పంపిస్తామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగా మహేష్ ,ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రవి, పి.ఇ.టి. శ్రీనివాసులు, గణిత ఉపాధ్యాయిని వెంకమ్మ ఉపాధ్యాయులు మధు,శ్రీలక్ష్మి రఘు,రోశయ్య పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీకి సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గా నియమితులైన షేక్ సంధాని బాషా ఉరఫ్ బాబులు ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సంధాని బాషా ఉరఫ్ బాబులు పార్టీ పెట్టిన నాటి నుండి జెండా పట్టుకొన్న కార్యకర్త, అలాంటి వారిని పార్టీ ఏనాటికి మరువ దన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అను గుణంగా నడుస్తూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు వైసీపీలో ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్ ,షేక్ రియాజ్,షం షు ద్దీన్, బారా షహీద్ పరి రక్షణ కమిటీ చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి ఆప్కోస్ చైర్మన్ రియాజ్, దర్గా వైస్ చైర్మన్ ఖాదర్ బాషా, జాహిద్, ఖలీల్, జిలాన్, మస్తాన్ హాయాత్, షాహుల్, షాన్ వాజ్, కరిముల్లా, సమద్ పాల్గొన్నారు.

ఉపాధి పై గ్రామ సభలు నిర్వహించాలి : ఎంపిడిఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలం లోని అన్ని పంచాయతీ ల్లో ఉపాధి హామీ పై గ్రామ సభలు నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడిఓ సీ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయం లో ఉపాధి సిబ్బంది సమావేశం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద 2023-2024 సంవత్సరానికి వెంటనే వర్క్స్ యాక్షన్ ప్లాన్ రూపొందించి వాటిని గ్రామ సభల ద్వారా ఆమోదింప చేసుకోవాలని అన్నారు. దీని కోసం ఆయా సర్పంచ్ లు, కార్యదర్శులతో ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకోవాలని ఆయన కోరారు. వర్షాలు పడుతున్నందున వల్ల వేజెస్ కోసం పంట కాలువ పనులు త్వరితగతిన చేప ట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ శిరీష, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ పై పరిశీలన

విశాలాంధ్ర-ఉలవపాడు: ఉలవపాడు మండలంలోని ఎంపీపీఎస్ ఆత్మకూర్ పాఠశాలలో అమలవుతున్న టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ కార్యక్రమాన్ని ప్రదం ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ పట్టం వెంకట్ పరిశీలించారు. పాఠశాలలో మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు, విద్యార్థుల స్థాయి నిర్ధారణ, తదితర వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందనవనం మురళీకృష్ణ , పాఠశాల ఉపాధ్యాయుడు గట్టి బోయిన రమేష్ ,మండల విద్యాశాఖ అధికారి నూక తోటి ప్రసాద్ పాల్గొన్నారు. తర్వాత ప్రదం ఫౌండేషన్ స్టేట్ టీఏఆర్ఎల్ ప్రోగ్రాం హెడ్ వినోద్ దీపక్ మండలంలోని గవర్నమెంట్ హై స్కూల్, ఎంపీపీ ఎస్ ఆకుతోటి సంఘం పాఠశాలలను పరిశీలించారు.

పిల్లలు బాగా చదువుకోవాలి

విశాలాంధ్ర -నెల్లూరు: పిల్లలు ప్రతి రోజు బడికి రావాలని బాగా చదువుకోవాలని విద్యాశాఖధికారి వసంతకుమారి, ఏపిఎం రుక్మిణి తెలిపారు. కొడవలూరు మండ లంలోని యల్లయ్యపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సహారా విద్య రూరల్ డెవలప్‌మెంటు సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాలు, పలకలు, పెన్సిల్లు, పేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం గౌసుబాషా, సి ఆర్ దయాకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉదయగిరి: అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించి ఆదుకుంటుందని స్థాని శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లాయపల్లి గన్నేపల్లిలలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలలో 95 శాతం పూర్తి చేశారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరో మారు జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందాలంటే మరో మారు అవకాశం కల్పించాలని ప్రజలకు ఎమ్మెల్యే మేకపాటి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున బ్రోచర్స్ అందజేశారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు త్వరలో పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంద జేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి ఐజాక్ , తహశీల్దారుతో పాటు ఎంఈఓ షేక్ మస్తాన్ వలి, సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, సర్పంచ్ కల్లూరి శ్యామలా దేవి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

20న ఐక్య సింహపురి క్రిస్మస్ మహోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూర ల్ ఎమ్మెల్యే కార్యా లయంలో డిసెంబర్ 20 వ తేదీన ఐక్య సింహ పురి క్రిస్మస్ మహోత్సవం 2022 కార్యక్ర మంపై క్రిస్టియన్ పాస్టర్లు, క్రిస్టియన్ నాయకులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. డిసెంబర్ 20వ తేదీన ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో సాయంత్రం 5 గంటలకు ఐక్య సింహపురి క్రిస్మస్ మహోత్సవం 2022 బిషప్అధ్యక్షతన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి 70 దేశాలలో కొరియన్ వారిచే ప్రదర్శించబడిన ప్రభు జననం నాటకం, అంతర్జాతీయ సువార్తకులు, శ్యామ్యూల్ కర్మోజి దేవుని సందేశం, ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంద రూ పాల్గొనాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు.

డీఎస్పీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధి లోని హను మాన్ జంక్షన్ లో వెలసియున్న అభయాంజనేయస్వామికి డీఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోటారెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన డీఎస్పీకి ఆలయ ధర్మకర్త ఏటూరు సుధాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆలయ సాంప్రదాయబద్ధంగా ప్రత్యేకంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర- నెల్లూరు: అల్లూరు నగర పంచాయతీలోని మహ మ్మద్ పాలెం బలిజ పాలెం పోలీస్ లైను ఆర్ డి ఆర్ కాలనీ కోనేటి మిట్ట తదితర ప్రాంతాల్లో గురువారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొన సాగు తోందని పేదల కల నెరవేరిందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసేది వైసిపి ప్రభుత్వం అని రాష్ట్రంలో సువర్ణ పరిపాలన అందిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ప్రజలు మళ్లీ వైసిపి ప్రభుత్వం రావాలని కోరు కుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి, సాదక్ సురేష్ రెడ్డి రెడ్డి, కృష్ణారెడ్డి, రసూల్ , సుధా పాల్గొన్నారు.

ప్రతిభా పోటీలు, సాంస్కృతిక మేళాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : సీఐటియు జిల్లా మహాసభలు, ఘంటసాల శత జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించి ప్రతిభా పోటీలు సాంస్కృతిక మేళాను జయప్రదం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని చెర్లోరమణారెడ్డి భవన్ లో సీఐటియు ఆహ్వాన సంఘం, జనవేదిక ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు శివయ్య, సంధాని, గద్దర్ బాబు, షుకూర్ లు పాల్గొని మాట్లాడుతూ సిఐటియు జిల్లా మహాసభలు 11,12 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్నా నేపథ్యంలో , ఘంటసాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పాఠశాల, కళాశాల, విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పోటీలు,సాంస్కృతిక మేళా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కళాశాల స్థాయిలో నవంబర్ 25న భారతదేశం - లౌకిక తత్వం, చిత్రలేఖనం భారతదేశం - మతసామరస్యం, ఆయా పాఠశాలలలో నవంబర్ 25న చేపట్టి అందులో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు డిసెంబర్ 5,6 తేదీలలో మండల స్థాయి ప్రతిభ పోటీని నిర్వహించనున్నట్లు తెలిపారు. . వకృత్వ, పాటల పోటీలు డిసెంబర్ 5, 6 తేదీలలో ఆత్మకూరు నిర్వహి స్తామన్నారు. డిసెంబర్ 9,10,11 తేదీలలో నేతాజీ టౌన్ హాల్ (పాత మున్సిపల్ కార్యాలయం)లో జరిగే సాంస్కృతిక మేళలో బహుమతులు ప్రధానోత్సవం ఉంటుం దన్నారు. సాంస్కృతిక మేళాలో పాల్గొనే హైస్కూలు విద్యార్థిని విద్యార్థులు కళారూపం ప్రదర్శనకు డిసెంబర్ 4 తేదీ లోపల తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె హాజరత్తయ్య, నర సింహు లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందితో ఎంపిడివో సమావేశం

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ బాబు ఈరోజు బుధవారం సమా వేశంలో భాగంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో, టెక్నికల్ అసిస్టెంట్స్ తో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కలిపించే విధంగా పనులను ఐడెంటిఫై చేసి సకాలంలో అంచనాలను తయారుచేసి ఎప్పటికప్పుడు పై అధికారులు సూచనలతో మెరుగైన సేవలు అందించాలని కోరారు.



సైన్స్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర- సీతారాంపురం: సీతారామపురం:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనా పరికరాలను ఈవోపీఆర్డీ ఎన్. భార్గవి సందర్శించారు. ఈ ప్రదర్శన నుండి 5 నమూనాలను మండల స్థాయికి ఎంపిక చేశామని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు విజయబాబు, విద్యార్థనరెడ్డి, లావణ్య, సుభాన్ బాషా, అన్సర్ బాషా, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

193 పనులకు రూ.80 కోట్లు మంజూరు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పనకు 193 పనులకు 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు పంచాయతీ పరిధిలో 8వ రోజు శ్రీనివాసపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పారదర్శకత పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. వివిధ సంక్షేమ పథకాల అమలు వలన నేడు అర్హులైన ప్రతి కుటుంబం నెలకు 15 వేల రూపాయల నుండి 20వేల వరకు లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి సదుపాయం కల్పించుటకు 193 పనులకు 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో సమగ్రంగా ప్రజలకు అవసరమైనతాగునీరు, సాగునీరు, విద్యుత్, రోడ్లు, సైడు కాలువలు తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుబ్బారాయుడు, జడ్పిటీసీ తెనాలి నిర్మలమ్మ, తహశీల్దార్ ప్రసాద్, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్‌గా శౌకత్ అలీ
సామాన్య కార్యకర్తకు పెద్ద పదవి ఇచ్చిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి, వైసిపి నాయకులు నిరూపించారు. వైసీపీ ఆవిర్భావం నుంచి సామాన్య కార్యకర్తగా పార్టీలో క్రియాశీలకంగా గత 15 ఏళ్లుగా పనిచేసి మైనార్టీ కార్యకర్తగా ఉన్న శౌకత్ అలీని వైసిపి అధిష్టానం గుర్తించింది. వక్ఫ్‌బోర్డు జిల్లా వైస్ చైర్మన్ గా నియమించారు. దాంతో పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్న నానుడిని వైసిపి నాయకులు నిజం చేశారు. కార్యకర్తల్లో భరోసా కల్పించారు. ఒక సామాన్య కార్యకర్త అయిన తనను జిల్లా స్థాయిలో పదవి ఇచ్చి తన బాధ్యతను మరింత పెంచి నందుకు అందరికీ రుణపడి ఉంటానని వైస్ చైర్మన్ శౌకత్ అలీ తెలిపారు. మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, జడ్పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ల సహకారంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి , మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ద్వారా రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తన పేరు తీసుకెళ్లి తనకు పదవి వచ్చేలా చేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాజకీయంగా జిల్లా స్థాయి గుర్తింపు కలిగిన పదవి వరించడంలో తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి నాకు జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్ష అవకాశం కల్పించమని నాకోసం శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి తన కోసం అభ్యర్థించిన తమ పెద్దాయన ఏ ఎస్ పేట మండల వైసిపి కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి కి, ఎస్ పేట మండల జిల్లా పరిషత్ సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ కు జిల్లా వైయస్ఆర్ మైనారిటీ విభాగం అధ్యక్షు లు సయ్యద్ హంజా హుసేని కి మరీ మరీ ధన్యవాదములు తెలుపా రు. నన్ను నమ్మి తనపై మరింత బాధ్యత పెంచిన వారందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. నిన్నటి నుండి సోషల్ మీడియా మాధ్యమాలలో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ అందరి ఆదరా భిమానాలు, ప్రేమానురాగాలు ఎల్లవేళలా ఉండేలా నడుచుకుంటానని, ఎల్లప్పుడూ అందరి సహాయ సహకారాలు తమకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానన్నారు. మృతిచెందిన గౌతమ్ రెడ్డి ఆశీర్వాదంతోనే తనకు జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్ష పదవి దక్కిందని తెలిపారు.

బాధితునికి టిడిపి నివాళి
మక్కీ గోవర్ధన్ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షు డు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం సౌత్ మోపూరులో పిడుగు పడి మృతి చెందిన మక్కీ గోవర్ధన్ మృత దేహాన్ని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ జలదంకి సుధాకర్ నెల్లూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో పరిశీలిం చి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

నూతన వాహనాలతో మెరుగైన పారిశుద్ధ్య సేవలు: మేయర్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగా భవన నిర్మాణ మిగులు సామాగ్రి, శిథిలాలను తరలించేందుకు నూతన వాహనాలను కేటాయించి, నగర వ్యాప్తంగా మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించ నున్నామని నగర పాలక సంస్థ మేయర్ పి. స్రవంతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ హితానికై నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థకు మంజూరైన ప్రోత్సాహకం మొత్తం రూ.76 లక్షలతో కొనుగోలు చేసిన 8 ట్రాక్టర్లను కార్యాలయం ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవనాల నిర్మాణంలో మిగులు నిర్మాణ సామగ్రి, పాత నిర్మాణాల కూల్చివేత అనంతరం మిగిలే శిథిలాలను నూతన వాహనాల సాయంతో త్వరితగతిన తొలగించస్తామన్నారు. నగర పాలక సంస్థ సూచించిన పారిశుద్ధ్య నిర్వహణ ప్రమాణా లను ప్రజలంతా ఆచరించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మేయర్ ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ హరిత మాట్లాడుతూ నూతన ట్రాక్టర్ల వినియోగంతో కన్స్ట్రక్షన్ డెమోలిష్ వేస్ట్ మెటీరియల్ తరలింపుతో పాటుగా డ్రైను కాలువల సిల్టు పూడిక తీతను కూడా సులభంగా తరలించవచ్చని తెలిపారు. ప్రజలంతా తడి, పొడి చెత్తలను విడివిడిగా అందించి రీసైక్లింగ్ ప్రక్రియకు సహకరించాలని కమిషనర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మొబీనా, కార్పొరేటర్లు మొయిళ్ళ గౌరి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల మహేష్, సత్తార్ బాషా, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్ కుమార్, సంజయ్, చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర- రాపూరు: పెనుశిల లక్ష్మీనరసింస్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం 5గంటలకు మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం నృసింహ హోమం, కళ్యాణం, బంగారు గరుడ సేవ, ఆ స్థానం కార్యక్రమాలు ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, అర్చకులు శశిస్వామి, నాగరాజు స్వామి, త్రినాథ్ స్వామి, వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధు స్వామి, సాయి స్వామి, వర్ధన్ స్వామి తదితర అర్చకుల వేద మంత్రాల నడుమ నిర్వహిం చారు. సాయంత్రం బంగారు గరుడ సేవ, అంగ రంగ వైభవంగా స్వామి నక్షత్రం స్వాతి నక్షత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జోల్లువెంకటసుబ్బయ్య ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ అధికారులు, సిబ్బంది లక్ష్మీ నారాయణ, సారథి, పెంచల స్వా మి, పెంచాలరెడ్డి, కళ్యాణ్, నారాయణ,తదితర అధికారులు, సిబ్బందితో నిర్వహించారు.

ఘనంగా సత్యసాయి 97వ జయంతి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ప్రపంచ మానవాళిని శాంతి, ప్రేమ, భక్తి మార్గాలలో నడిపించిన భగవాన్ సత్యసాయి ప్రపంచానికి దైవాంశ సంభూతుడని రైల్వే డిఎస్పి పి మల్లికార్జున రావు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నెల్లూరు లోని శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి స్మారక భవనం (టౌన్ హాల్)లో పుట్టపర్తి సత్యసాయి 97వ జయంతి ఘనంగా జరిగింది. ముందు బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించు కున్నారు. అనంతరం ప్రముఖులకు సత్యసాయి సేవా పురస్కారాలు అందజేశారు. తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్ (సమాజ సేవకులు), ఐ. శ్రీనివాసరావు (సమాజసేవకులు), జె.ప్రణ వానంద (ఆయుర్వేద వైద్యులు), మోహన్ జనార్దన్ (ఉపాధ్యాయులు), డాక్టర్ కె.చక్రవర్తి (మనం ఫౌండేషన్), ఎస్. వరలక్ష్మి (రిటైర్డ్ లెక్చరర్), చలపతి స్వామి (అర్చకులు), అసూరి రాఘవా చార్యులు (వాస్తు పండితులు), డాక్టర్ పి.ముత్తు (రక్తదాత), జి.రమేష్ (సమాజ సేవకులు), ఎస్.మాధవి (సమాజసేవకులు) లను అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మానికి కె.మురళీమోహన్ రాజు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో కృష్ణ పట్నం ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య, పేర్న పేర్నపాటి శ్రీరామరాజు, బి.సి. కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పాలగిరి అల్లూరు రాజు, పి. ప్రసన్నాంజనే యరాజు, ముదిగొండ శ్రీనివాసులు, కె.కృష్ణారెడ్డి, వై. చంద్రశేఖర్ రెడ్డిపాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంను విజయవంతం చేయండి: వైసీపీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయం(కోడ్) పరిధిలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో శుక్రవారం రాష్ట్రప్రభుత్వం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహి స్తామని మండలవైసీపీ నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 8 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంకు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డీ పాల్గొని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారని అన్నారు. మండలంలోని జడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు అన్ని గ్రామాల నుండి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

కోవూరులో 25న క్రీడా కారులు ఎంపిక

డిఏపిబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి

విశాలాంధ్ర- కోవూరు: వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్ని పునస్కరించుకొని నవంబర్ 25న క్రీడలు పోటీలో పాల్గొనే యువతను కోవూరు తహాశీల్దార్ ప్రాంగణంలో క్రీడా ప్రాధికార సంస్థ అధ్వర్యంలో ఎంపిక నిర్వహిస్తామని డిఏపిబి చైర్మెన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా క్రీడలు పోటీలో ఉన్న వారికి ఉచిత భోజనం ఏర్పాటు లు, అదే విదంగా జిల్లా స్థాయి లో ఎంపిక అయినా క్రీడలకు దుస్తులు అందిస్తామని ఫిజికల్ డైరెక్టర్. బీవీ రమణయ్య లేదా వైసీపీ నాయకుల ఫోన్ నెంబర్. 9490320435కు పాల్గొనే క్రీడాకారులు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలకు 50,00,000 రూపాయలు నగదు ప్రోత్సాహకాలు ఇస్తారని డిఏపిబి చైర్మెన్ నిరంజన్ బాబు రెడ్డి అన్నారు.

కాగితాలపూరులో పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర- మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ఖరారు కావడంతో కాగితాలపూరు గ్రామ పంచాయతీలో వీధుల పక్కన ఉన్న ,రోడ్ల పక్కన ఉన్న ,చెత్త కుప్పలను, ఇటుకురాళ్ల నిల్వలను, పిచ్చి మొక్కలను సర్పంచ్ చెముడు గుంట ఏడుకొండలు ఆధ్వర్యంలో జెసిబితో తొలగించారు ,పేడ దిబ్బలను మట్టి కుప్పలను ట్రాక్టర్ ట్రాలీ తో తరలించారు. ఎంపీడీవో గండవరపు వెంకటేశ్వర్లు, విస్తరణ అధికారి పుట్టా రమణయ్య పర్యవేక్షించగా పంచాయతీ కార్యదర్శి విమల, డిజిటల్ అసిస్టెంట్ హర్ష ,వెటర్నరీ అసిస్టెంట్ సురేంద్ర ,మండల్ లెవెల్ సచివాలయ కోఆర్డినేటర్ మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: గూడూరు డిఎస్పీగా బాధ్యతలు తీసుకున్న అనంతరం సూర్య నారాయ ణ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం కు చేరుకొని ఏవో సూర్య నారాయణ సింగ్ కి వినతిపత్రం అందజేశారు అనంతరం సిఐటియూ పట్టణ కార్యదర్శి యర్రంశెట్టి క్రిష్ణమోహన్ మాట్లాడుతూ అనారోగ్యం, కుటుంబ ఇబ్బందులు వచ్చినప్పుడు గతంలో కార్మికుల స్థానంలో వారి కుటుంబం లోని వారిని తీసుకునే వారని ఆ కుటుంబానికి చేదోడు గా ఉండేదన్నరు. ప్రస్తుత కమిషనర్ మాత్రం అందుకు అంగీకరించడం లేదని తెలిపారు. అంతేకాకుండా కార్మికులకు మస్టర్ గతంలో ఐదున్నర గంటల వరకు కొనసాగించేవారని, ఈ కమిషనర్ వచ్చిన తర్వాత ఐదు పదిహేను నిమిషాలకు మస్టర్ మూసి వేయిస్తున్నాడని, దీనివలన కొంత మంది కార్మికులు తిరిగి ఇళ్లకు వెళ్లిపోతున్నారన్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయమని, ముఖ్యంగా కార్మికులకు పనిముట్లు, యూనిఫామ్, గ్లౌజులు, చెప్పులు, కొబ్బరి నూనెలు, సబ్బులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడం లేదన్నారు. అనేకసార్లు కమిషనర్ దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేదని, అందువలన ఈ సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో దృష్టికి తీసు కొస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఆర్డీవో స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే త్వరలోనే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు పి.పెంచల నరసింహం, యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, శివకోటయ్య, క్రాంతి, అఖిలేష్ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పొదలకూరు మండల కేంద్రంలో 7వ రోజు గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా వెంకటేశ్వర నగర్, చిట్టెపల్లి గ్రామాలలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. స్థానిక ప్రజలు, వైసిపి కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. 1 కోటి 7 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు, సైడు డ్రెన్లు, వాటర్ ప్లాంట్ లను మంత్రి ప్రారంభించారు. గడప గడప కు మన ప్రభుత్వంను నిర్వహిస్తూ ఇప్పటి వరకు రూ.10 కోట్ల 27 లక్షలకు పైగా వ్యయంతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించామని మంత్రి కాకాణి పేర్కొన్నారు.

12.10 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్య సాధనకు కృషి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో 12.10 లక్షల మొక్కలను నాటాలనే లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పిలుపునిచ్చారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 7 లక్షల మొక్కలను నాటినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్తీక వన మహోత్సవంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నెల్లూరు నగర శివారులోని పొదలకూరు మార్గంలోని నగర వనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు మొక్కలు నాటారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పార్వతి పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా అధికారులు అందరూ కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పచ్చ తోరణంలో భాగంగా జిల్లాలో ముమ్మరంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిం చాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 12.10 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో ఇప్పటి వరకు అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో 7 లక్షలు మొక్కలు నాటామన్నారు. మిగతా లక్ష్యాన్ని కూడా అధికారులందరూ సమన్వయంతో కృషిచేసి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ రొనంకి కూర్మానాథ్, మునిసిపల్ కమిషనర్ డి హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, సహాయ కలెక్టర్ విద్యాధరి,డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డిఎఫ్ఓలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, పలువురు జిల్లా అధికారులు ఆర్డీవోలు పాల్గొన్నారు.

7న కలెక్టరేట్ ఎదుట ధర్నా : ఎస్టియు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డిసెంబరు 7వ తేదీ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహి స్తామని ఎస్టియు నాయకులు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఎస్టియు కార్యవర్గ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించారు.నవంబర్ 27 న నిర్ణయించిన జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని డిసెంబర్ 18వ తేదీ ఆదివారం నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు కలెక్టరేట్ ఎదురుగా తలపెట్టిన ధర్నాలో కనీసం 70 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసేలా ప్రణాళిక వేసుకోవాలని తీర్మానించారు. ఉపాధ్యాయ వాణి చందాలను కనీసం 200 ఉండేలా జిల్లా కార్యవర్గం ఉపాధ్యాయవాణి కన్వీనర్, కో కన్వీనర్లు సమిష్టిగా కృషి చేయాలని తీర్మానించారు. నూతన సంవత్సరంలో ఎస్టియు ప్యాకెట్ బుక్కులు, వాల్ క్యాలెండర్లు, వాల్ స్టిక్కర్లు, డైరీలు తదితరాలు సకాలంలో ముద్రణ చేసి ఆయా మండలాలకు పంపిణీ చేసి ఉపాధ్యా యులకు ఎస్టీయూ కార్యకర్తలకు సకాలంలో చేరేలా ప్రణాళికతో పనిచేయాలని తీర్మానించారు. ఎస్టియు ప్యాకెట్ బుక్కుల ముద్రణకు సంబంధించి మేటర్ ను సంసిద్ధం చేసి తగినన్ని యాడ్లను కార్యవర్గం సమిష్టిగా పనిచేసి సేకరించాలని తీర్మానించారు. నెల్లూరు జిల్లాలోని ఉపాధ్యాయుల ఎస్టియు కార్యకర్తల సమస్య లను ఎప్పటికప్పుడు సేకరించి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు చేరవేసి వాటి ని త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ జూమ్ మీటింగ్‌లో నెల్లూరు జిల్లా కార్య వర్గం ఏకగ్రీవంగా డీఏలను మంజూరు చేయాలని, ఆర్థిక అంశాలైన ఏపీజీఎల్ ఐ, జడ్పీ పిఎఫ్ లోనులు, మెడికల్ రీయింబర్సుమెంట్ బిల్లులు, సరెండర్ లీవులు తదితర బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నెల రోజుల ముందు ప్రమోషన్ పొందిన వారికి తక్షణం వారి ప్లేసుల్లో అపా యింటుమెంట్ ఆర్డర్లు ఇవ్వాలని, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలను తక్షణమే షెడ్యూలు ప్రకటించి నిర్వహించాలని కోరారు. ఈ జూమ్ మీటింగ్ లో పాల్గొన్న ప్రతి ఎస్టీయూ నాయకునికి, కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ నెల్లూరు జిల్లా ఎస్టీయూ శాఖ పూర్వవైభవం పొందేలా, అందరి మన్ననలు పొంది సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేలా అందరూ సమిష్టిగా పాటు పడదామని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.రాజమనోహర్, ఎ.ఏడుకొండలు పిలుపునిచ్చారు.

మహిళా సమైక్య కార్యనిర్వహణ కమిటీ సమావేశం

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: వైయస్సార్ క్రాంతి పథం-డిఆర్డిఏ ఉలవపాడు మండ లంలోని వెలుగు ఆఫీస్‌లో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు సంవత్సరాలు పూర్తి అయిన విఓఏలను మార్చటానికి అందరూ సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా స్వయం ఉపాధి కల్పించుకోవాలని, ఆర్థికంగా బలపడాలని మహిళలను కోరారు. అన్ని అర్హతలు కలిగిన మంచి వ్యక్తులను విఓఏలుగా నియమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం, సిసిలు, సమాఖ్య అధ్యక్షులు, గ్రూపు లీడర్లు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సచివాలయం ఉద్యోగులు

- చిన్నారి వైద్యం కోసం రూ.58 వేల సాయం
- జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలి

విశాలాంధ్ర-అనుమసముద్రం పేట : బ్లడ్ క్యాన్సర్ తో బాధ పడుతున్న చిన్నారి వైద్యం ఖర్చుల కోసం చందాలు వేసుకుని కలెక్టర్ ద్వారా నగదును అందజేసి సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. తోటి ఉద్యోగులకు మార్గదర్శ కులు గా నిలిచారు. ఏఎస్ పేట మండలం పెద్దఅబ్బీపురం గ్రామ పంచాయతీ పరిధిలో పల్ల.చేతన్ (4) బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. అతడిని వారి తల్లిదండ్రులు చెన్నై లోని హాస్పిటల్ లో చేర్పించి వైద్యం చేయిస్తున్నారు. ట్రీట్మెంట్ నిమిత్తం 15 లక్షలు అవుతుంది అని హాస్పిటల్ వాళ్లు తెలపడంతో పేదవారైన తల్లిదండ్రులు కుమారుని వైద్యం కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న పెద్దఅబ్బీ పురం గ్రామ సచివాలయ ఉద్యోగులు జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు ఖాదర్ వలీ ఆధ్వర్యంలో చిన్నారి వైద్య ఖర్చులకు గాను చేయూత అందించేందుకు ముందుకువచ్చారు. అనుకున్నదే తడవుగా సచి వాలయ ఎంప్లాయిస్ , వాలంటీర్స్ అందరూ కలిసి తమ వంతుగా 58 వేల రూపాయలు కలెక్ట్ చేశారు. కలెక్టర్ చక్రధర బాబు, డి.పి.ఓ ధనలక్ష్మి చేతుల మీదుగా సేకరించిన నగదు పల్ల .చేతన్ వాళ్ల తండ్రి పల్ల.కేశవులు కు బుధవారం అందజేశారు. ట్రీట్మెంట్ కోసం అడిగిన వెంటనే సహాయం చేసిన దాతలు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలి తెలిపారు. తన కుమారుడి వైద్యం కోసం విరాళాలు సేకరించి అందించిన సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్లకు జిల్లా అధికారులకు చిన్నారి తండ్రి కేశవులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ రామ నారాయణ, మనోహర్, అహ్మద్ పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- మర్రిపాడు: మండల కేంద్రం లోని గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. విద్యార్థు లకు నిర్వహించిన పోటీ పరీక్ష లలో విజేతలకు సర్పంచ్ బీబీ జాన్, వైసీపీ మాజీ కన్వీనర్ గంగ వరపు శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రంథాలయ ప్రాముఖ్యత గూర్చి వివరించి విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియో గించుకోవాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన మాలినిని, పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారోత్సవాలలో తనకు పరోక్షంగా సహకరించిన పాఠకులు , అధికారులకు గ్రంథాలయ అధికారి నారాయణరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, బాలుపల్లి మెయిన్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారాయుడు రాజుపాలెం బిడిసిఎల్ నిర్వాహకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేద మహిళలకు కుట్టు మిషన్ వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని తుఫాన్ నగర్ కు చెందిన మాధవి అనే నిరుపేద మహిళకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషను వితరణ చేశారు. సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కావలి పట్టణానికి చెందిన దివంగత మార్తూరి మాలకొండయ్య, సరోజనమ్మ ల జ్ఞాపకార్థం నెల్లూరు దిశ పోలీసు స్టేషన్‌లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న వారి చిన్న కుమార్తె మార్తూరి పరమేశ్వరి ఈ మిషన్ ను అందించారు. అనంతరం పేద మహిళ మాధవి మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడమే కాకుండా మాలాంటి పేద వారికి జీవనోపాధిని కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. సహాయం అందజేసిన దాత పరమేశ్వరి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ పోలీస్ కానిస్టేబుల్ జె.అయోధ్య కుమార్, జాగో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ జహీర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, మరియు కుట్టు శిక్షణ కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

మహావిష్ణువు, అయ్యప్ప స్వామి ఆలయాల్లో కార్తిక మాసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని మహావిష్ణువు, అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదా నాలు అక్టోబర్ 26 వ తేది నుండి డిసెంబర్ 5 వరకు మాల ధరించి దీక్ష భూనిన స్వాములకు చేపట్టిన నిత్యాన్నదానంలో భాగంగా 29వరోజు బుధవారం రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని మసీదు పేటకు చెందిన గునపాటి కోటీశ్వరావు-అనురాధ కుటుంబ సభ్యులు వెంకటి వరలక్ష్మీ జ్ఞాపకార్థం శివకుమార్ అన్న దానం నిర్వ హించారు. బుధవారం రాత్రి స్వాములకు బిక్ష బత్తిన వేణుగోపాల్ రెడ్డి-రాజేశ్వరి కుటుంబ సభ్యులు నిర్వ హిం చారు. కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా మహావిష్ణు ఆలయ ప్రధాన అర్చకులు హర్షవర్ధన్ శర్మ మంత్రోచ్చారణలతో పూజా కార్యక్ర మాలు నిర్వహిం చారు. గురువారం ఉదయం 9 గంటలకు ధ్వజస్తంభం శిఖర దీపాన్ని ప్రత్యేక పూజలతో కిందికి దింపుతారని అర్చకులు తెలిపారు.

24వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజ కవర్గ పరిధిలోని 24వ డివిజన్, సుందరయ్య కాలనీ, సి, డి బ్లాక్, జాషున నగర్లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుసుకొని, వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. డివిజన్లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్దకే పాలన ప్రవేశపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని వాలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్నారని తద్వారా ప్రతి ఇంట ఆనందాలు వెల్లువిరుస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం 24వ డివిజన్ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించి వారితోపాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అల్పాహారం సేవించారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ ఆరవ శాంతి, 24వ డివిజన్ అధ్యక్షులు ఆరవ శ్రీను, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలి: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి శాశ్వత ముఖ్య మంత్రి గా ఉండేలా ఆశీర్వదిం చాలని కోరుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కార్తీక మాసం చివరి రోజు అమావాస్య రోజున వల్లూరు శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి మంత్రి చేరుకోగానే ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాడు అన్నారు. ప్రస్తుతం వర్షాలు పడి రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి ఆ మహాశివుడు పూర్తి ఆయురారోగ్యాలను ఇచ్చి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండేలా ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం కార్తీకమాసం సందర్భంగా ఆలయం మధ్య ఏర్పాటు చేసిన అన్నదానంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటిసి బందెల వెంకటరమణయ్య, ఎంపీపీ గండవరపు సుగుణ, వైస్ ఎంపీపీ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, సర్పంచ్ ప్రతాప్, నాయకులు నెల్లూరు శివప్రసాద్, జనార్దన్ రెడ్డి, వెంకట్రా మిరెడ్డి, కోదండరామిరెడ్డి, మారు సుధాకర్ రెడ్డి, చెంగారెడ్డి, కోటారెడ్డి పాల్గొన్నారు.

విజయ్ ను పరామర్శించిన హ్యాపీ సంస్థ సభ్యులు

విశాలాంధ్ర - కావలి : హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షులు విజయ్ దేవరకొండ అనారోగ్యంతో బాధపడుతు ఆపరేషన్ చేయించుకొని ఇంటికి చేరుకున్న నేపథ్యంలో హ్యాపీ సేవా సంస్థ సభ్యులు బుధవారం ఆయనను పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకొని ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, అధ్యక్షులు, ఘని బాష మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ కు దేవరకొండ విజయ్ వెన్నెముక లాంటి వారని, అతనికి అనారోగ్యం అని తెలిసి చాలా బాధపడ్డామని, ఆపరేషన్ ద్వారా కోలుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, త్వరగా కోలుకోవాలని మళ్లీ సేవా కార్యక్రమాల్లో ఉల్లాసంగా పాల్గొ నాలని ప్రార్థిస్తున్నా మన్నారు. ఈ కార్యక్ర మంలో సంస్థ సలహా దారులు చేపూరు ప్రభయ్య, సహాయ కార్యదర్శి మారు బోయిన.నాగరాజు, సభ్యులు అంచిపాక హాజరత్తయ్య,బి.క్రాంతి, షేక్ కరీముల్లా, జాగర్లపూడి సాయిశివ పరామర్శించారు.

రెండు లక్షల ఓటర్లపై అనుమానాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి చివరి ఐదు రోజుల్లో దరఖాస్తు చేసిన రెండు లక్షల ఓటర్లపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని బీజేపీ ప్రధాన కార్యదర్శి సూర్య నారాయణ రాజు పేర్కొన్నారు. నెల్లూరు బీజేపీ జిల్లా కార్యా లయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధించి అనేక అక్రమాలకు పాల్పడుతోందని దొంగ ఓటర్లను నమోదు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

వైభవంగా కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ లోని కాశీపాలెం భద్రావతి సమేత భావనా రుషీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా బుధవారం శివపార్వతులకు కళ్యాణం నిర్వ హించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా డిప్యూటీ కలెక్టర్ మలవతు వెంకట సుధాకర్, లత దంపతులు వ్యవహరించారు. అనంతరం స్వామికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిం చారు. కార్తీక మాసంలో 30 రోజులపాటు గోత్రనామాలతో పూజలు నిర్వహించిన ఉదయ కర్తలకు స్వామి ప్రసాదం అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జొన్నవాడ క్షేత్రాన్ని దర్శించుకున్న సుబ్బారెడ్డి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: జొన్నవాడ మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆల యంలో పల్లవి గ్రానైట్ అండ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ నెల్లూరు కొడవలూరు సుబ్బారెడ్డి, తదితరులు విచ్చేసి మల్లికార్జున స్వామి కామాక్షితాయిని దర్శించుకున్నారు. ఈ సందర్భం గా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు , కార్యనిర్వ హణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, లక్ష్మీ గణపతి స్వామికి, మల్లికార్జున స్వామికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, కామాక్షి తాయికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారిని శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందచేశారు.

కలువాయమ్మ సన్నిధిలో అమావాస్య పూజలు

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి గ్రామ శక్తి స్వరూపిణి కలువాయమ్మ దేవస్థానంలో బుధవారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు హోమాలు నిర్వహించారు. ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం మహాగణపతి, లక్ష్మీ ,నవగ్రహ మూల మంత్ర హోమాలు నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి హోమంలో పూర్ణాహుతి సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పూజా రులు మాట్లాడుతూ గ్రామ సుభిక్షం కోసం గ్రామంలో సర్వరోగ ,సర్వ దోష నివారణార్థం అందరూ బాగుండాలనే సత్సంకల్పంతో అమ్మవారి ఆశీస్సులతో భక్తుల సహకారంతో ప్రతి నెల అమ్మవారి దేవస్థానంలో దేవి మూలమంత్ర హోమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా కలువాయికి చెందిన సోమిశెట్టి మహేష్, రమాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

బిజెపి నేత వినతితో స్పందించిన వైద్యులు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామంలో అనేక మంది వృద్ధులకు ఆరోగ్యం సరిగా లేనందు వల్ల మనుబోలు వైద్యాధికారి డాక్టర్ సుబ్బరాజును బిజెపి నేత అల్లా బాషా తమ గ్రామంలో వైద్య సేవ అందించాలని విజ్ఞప్తి చేయడంతో ఆయన స్పందించి బుధవారం ఇంటింటా తిరిగి వైద్యం అందించారు.ముఖ్యంగా ఎన్నో రోజులుగా వృద్ధులు రకరకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి వైద్యం అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నెలకొకసారి 104 వచ్చి ఈ వృద్ధులకు వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో స్వయంగా వైద్యాధి,కారి రోగుల ఇంటికి వెళ్లి వైద్యం అందిస్తున్నారని తెలిపారు. అడిగిన వెంటనే తమ గ్రామానికి వచ్చి వైద్యం అందించిన వైద్యులకు సహకరించిన బిజెపి నేత అల్లా బాషకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

బోరు మరమ్మతులు చేయించిన చైర్మన్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని అమ్మపాలెం పంచాయతీ లోని బంగా రక్క పాలెం గ్రామంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజల ఇబ్బందిని పరిష్కరించే లక్ష్యంగా బంగారక్క పాలెం ఎంపీపీ పాఠశాల చైర్మన్ నరేంద్ర రెడ్డి బంగారక్కపాలెంలో చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా తాగునీటికి ఇబ్బంది లేకుండా చేసిన చైర్మన్ నరేంద్ర రెడ్డి ని గ్రామస్తులు అభినం దించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ పాఠశాల చైర్మన్ నరేంద్ర రెడ్డి, బోర్ మెకానిక్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

25,26న గడప గడపకు మన ప్రభుత్వం: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ సచివాలయం (కోడ్) పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఈ నెల 25వ తేదీ ఉదయం 8 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నారు. 26వ తేదీ అమ్మపాలెం పంచాయతీలో ఉదయం 8 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ బుధవారం తెలిపారు. ఈ కార్యాక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు వారు పొందిన సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ, పొందిన పథకాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించి, సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పకుండా హాజరు కావాలన్నారు. ఎవ్వరికి ఎలాంటి సెలవులు , మినహాయింపు లేదన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ , సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు సచివా లయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

ఘనంగా శ్రీసత్య సాయి జన్మదినోత్స వేడుకలు

విశాలాంధ్ర - కావలి : స్థానిక సర్వబట్ల వారివీధిలోని శ్రీ సత్య సాయి సేవా సమితి అధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి 97వ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, పలు రకాల పూలతో అలంకరణ, ఉయ్యాల ఉత్సవం, విష్ణు, లలితసహస్రనామ పారాయణం చేశారు. ఈ సందర్భంగా సత్య సాయి బాబా మందిరం కమిటీ ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సత్య సాయి జన్మదినం సందర్భంగా నిరుపేదలైన 97 మందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. అనంతరం స్థానిక ఏరియా హాస్పిటల్ లో 250 మందికి అన్న దానం, సత్య సాయి బాబా మందిరంలో 300 మందికి అన్న దానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కన్వీనర్ కొత్తూరు సత్య నారాయణ, ట్రెజరర్ కర్నాటి శివ, సభ్యులు పేర్ల సుబ్బారావు, ఇలింద్ర వినోభ, ఎం.గోపాల్, భక్తులు పాల్గొన్నారు.